ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
జిల్లా వార్తలు
5
గురువారం 21 నవంబరు 2024



పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి

కరీంనగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని డీఆర్‌ఓ, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 30న ఓటర్ల తుది ముసాయిదా జాబితా ప్రకటిస్తారన్నారు. ఓటరు నమోదుపై 15 జిల్లాలు 271 మండలాల పరిధిలో గోడ పత్రికలు, కరపత్రాలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.



తెలంగాణ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మంత్రులు



మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

- కరీంనగర్ గడ్డలో పోరాటాల పౌరుషం
- గల్ఫ్ బోర్డు... బాధితులకు ఎక్స్‌గ్రేషియా
- బండి సంజయ్ చిల్లిగవ్వ అయిన తెచ్చాడా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- వేములవాడలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభ
- రాజన్న దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేస్తామని, నేత కార్మికులకు ఉపాధి, పని కల్పించడానికి స్వశక్తి సంఘాల మహిళలకు చీరలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వేములవాడ గుడిచెరువు మైదానంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సిరిసిల్లలో అన్ని పనులు చేయాలని అనుకున్నా అంతా సవ్యంగా జరిగినా సిరిసిల్లలో తప్పిదం జరిగిందని అన్నారు. కేకే మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే కాలేదని, సిరిసిల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సిరిసిల్ల ప్రాంతంలోని మెడికల్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని అన్నారు. గతంలో వేములవాడ ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎన్నుకున్న అయనను కలవడానికి జర్మనీకి పోవాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఇప్పుడు అది శ్రీనివాస్ దగ్గరకు పోవాల్సిన పనిలేదని అయనే మీ ఊర్లో రోజు దయ్యం పట్టినట్టు తిరుగుతున్నాడని అన్నారు. కరీంనగర్ గడ్డ పరిపాలన చాతుర్యమే కాదు పోరాటాల పౌరుషం ఉందని పాదయాత్రలో తెలుసుకోవడం జరిగిందని అన్నారు. కరీంనగర్ జిల్లా గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదని దేశానికి దశ, దిశ నిర్దేశం చూపిన పీవీ నరసింహారావు గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు నాయకత్వం అందించి పరిపాలన అంటే ఇట్లా ఉండాలని చూపించారని అన్నారు. తెలంగాణ బిడ్డ పరిపాలన చేస్తే ప్రపంచమే అబ్బురపడే విధంగా అభివృద్ధి పథం వైపు నడుస్తుందని కరీంనగర్ బిడ్డ పీవీ నరసింహారావు చూపారని అన్నారు. రైతాంగానికి సమస్యలు వచ్చినా, నిరుద్యోగ యువతకు బాధ కలిగితే కరీంనగర్ జిల్లా నుంచే ఉద్యమాలు మొదలవుతాయని, కరీంనగర్ జిల్లా నాయకత్వం వహించిందని అన్నారు. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాలు రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ మర్చిపోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కల నేరవేరాలని ఈ ప్రాంతంలో లేచిన ఉవ్వెత్తు ఉద్యమాల్లో సోనియాగాంధీ కరీంనగర్ గడ్డమీద నుంచి మాట ఇచ్చారని తెలంగాణ అకాంక్షను నేరవేర్చారని అన్నారు. పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలు ఎంపీగా పొన్నం ప్రభాకర్ పెప్పర్ స్ప్రేలో, జైపాల్‌రెడ్డి ఎంపీల వీరోచిత పోరాటంతోనే తెలంగాణ బిల్లు

మిగతా 8వ పేజీలో...

● అధికారం పోయినా బుద్ధి మారలేదు

కేసీఆర్ కొడుకు, అల్లుడివి చిల్లర మాటలు.. అధికారం పోయినా బుద్ధి మారలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ ఫాంహౌజ్‌లో పడుకుంటే, ఆ ఇద్దరు మన కాళ్ళల్లో కట్టె పెట్టడానికి తిరుగుతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో చేసి ఉంటే 25 రోజుల్లో 23 లక్షల రైతు కుటుంబాలకు రూ. 18 వేల కోట్లు రుణ మాఫీ చేసే అవసరం నాకు వస్తుండేదా అని అన్నారు. కేసీఆర్ వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని అని అన్నాడు. ఆయన ఫాంహౌజ్‌లో 150 ఎకరాల్లో వరి వేశాడని సీఎం అన్నారు. ప్రభుత్వం వరి పండాల్సిందేనని సన్నవడ్లకు రూ 500 బోనస్ ప్రకటిస్తే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ గడ్డపై 66 లక్షల ఎకరాల్లో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారని అన్నారు. గతంలో వడ్లు పండితే కాళేశ్వరం నీళ్ల తెచ్చానని కేసీఆర్ అన్నాడు. అ దిక్కుమాలినోడు కట్టిన కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, కుప్పకూలినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదరం రాజనర్సింహా, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మక్కాన్‌సింగ్, విజయరమణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వివిధ శాఖల కార్యదర్శులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

జనారణ్యంలోకి అడవి జంతువులు



- ఎలుగుబంటి, చిరుత, హైనాల సంచారం
- పంటలను నాశనం చేస్తున్న కోతులు, అడవిపందులు
- రైతులు, పశువులకు ప్రాణసంకటం

కరీంనగర్ క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే ఎక్కడ అటవి జంతువులు దాడి చేస్తాయోనని వణికిపోతున్నారు. మరో వైపున వ్యవసాయ పంటపొలాల వద్ద పశువులపై, చేతికి అందివచ్చిన పంటలపై అటవీ జంతువులు దాడి చేసి హతమార్చటం, గాయపరచటం, నష్టపరచటంతో రైతుల్లో ఆందోళన వ్యక్త మవుతున్నది. జిల్లా వ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న వరుస సంఘటనలతో జనాలు బెంబేలెత్తుతున్నారు. రెండు రోజుల కిందట సైదాపూర్ మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బాస వేన కుమార్‌కు చెందిన ఆవుపై హైనా దాడి చేయటంతో మెడ, ముందుకాలు భాగంలో తీవ్రగాయాల య్యాయి. అలాగే చిగురుమామిడి మండలం సుందరగిరిలో హైనా దాడిలో వెంకటస్వామికి చెందిన లేగదూడ మృతి చెందింది. వారం రోజుల కిందట గన్నేరువరం మండలం చాకనివానిపల్లిలో ఒక ఎలుగబంటి సంచరించగా గ్రామస్థులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఖాసీంపేట, గన్నేరువరం, బేగంపేట తదితర ప్రాంతాల్లో కొన్ని రోజులుగా రాత్రి వేళల్లో ఒక ఎలుగబంటి తిరుగుతున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలోని కొత్తపల్లి, మానకొండూర్, గన్నేరువరం, తిమ్మాపూర్, చొప్పదండి, సైదాపూర్, శంకరపట్నం మండల పరిధిలోని గుట్టల ప్రాంత పంటపొలాల్లో ఎలుగుబంట్లు, అడవి పందులు, కోతుల బెడద తీవ్రంగా ఉంది. సైదాపూర్, చిగురుమామిడి, మానకొండూర్ ప్రాంతాల్లో హైనాలు తరచుగా పశువులపై దాడి చేసి చంపటం, గాయపరచటంవంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అటవీ ప్రాంతాల్లో, గుట్టల్లో నివాసం ఏర్పరచుకుని జీవించే బల్లూకం(గుడ్డేలుగు), హైనా, అడవి పందులు, కోతులులు వాటి స్థావరాలను చెదరగొట్టడం మూలంగానే ఆగ్రహానికి గురైన సందర్భంలో జనావాసాల్లోకి ప్రవేశించి ప్రజల భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అటవీ జంతువుల భారి నుంచి రైతులను, ప్రజలను కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు చేతులెత్తేయటంతో దిక్కుతోచని స్థితి నెలకొంది. గుట్టల సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల్లో ఎలుగుబంట్లు వీరవిహారం చేస్తున్నాయి. ఈ ప్రాంతాల్లోని గ్రామాల్లో రైతులు ఎలుగుబంట్లు, అడవి పందులు, కోతుల భయంతో రాత్రివేళ, పగటి వేళ కూడా ఒంటరిగా వ్యవసాయబావుల వద్దకు వెళ్లడం మానుకున్నారు. జిల్లాలో వరుసగా జరుగుతున్న ఎలుగుబంటి దాడుల సంఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా గుట్టల సమీపంలోని గ్రామాల ప్రజలు ఎలుగుబంటి గుర్తుకు వస్తే నిద్రలో కూడా ఉలిక్కిపడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు క్షణక్షణం ఉత్కంఠగా గడుపుతున్నారు.

పేలుళ్లతో జనావాసాల్లోకి..

అటవీ, గుట్ట ప్రాంతాలలో ఏర్పరచుకున్న స్థావరాలలో గ్రానైట్, క్రషర్ క్వారీల కోసం నిత్యం పేలుళ్ల జరపడంతో అటవీ జంతువులు గ్రామాల్లోకి వస్తున్నాయి. పంట పొలాల్లో మొక్కజొన్న కంకులు, పల్లికాయ, అనపకాయ, పెసర, పత్తి కాయలను ఆహారంగా తీసుకుంటూ రైతులకు పంటనష్టం చేస్తున్నాయి. రైతులు, పశువులు, పంటలపై విరుచుకుపడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అడవి పందులు, ఇతర అటవీజంతువులు జనావాసాల్లోకి రావడానికి ప్రధానకారణం క్వారీల్లో పేలుళ్లేనని అటవీశాఖ అధికారులు గతంలో జిల్లా కలెక్టర్‌కు ఒక నివేదికను కూడా సమర్పించారు. అయితే ఆ నివేదిక బుట్టదాఖలైందే తప్ప ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడలేదు.

● అటవీశాఖ రక్షణ చర్యలు శూన్యం

అటవీ ప్రాంతం నుంచి దారితప్పి గ్రామాలలో అలజడి సృష్టిస్తున్న అటవీ జంతువులను బంధించి తిరిగి అడవికి పంపించేందుకు స్థానిక అటవీశాఖ వద్ద ఎలాంటి రక్షణ పరికరాలు అందుబాటులో లేవు. కేవలం కొన్ని వలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో భల్లూకాలు, చిరుతలు గ్రామాలపైపడి భయభ్రాంతులకు గురి చేస్తున్నా ఏమీ చేయలేని స్థితిలో అటవీశాఖ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో హైదరాబాద్ నుంచి రెస్క్యూటీం రావడానికి చాలా సమయం పట్టడంతో జనావాసాలకు వచ్చిన అడవి జంతువులను సురక్షితంగా బంధించే ప్రక్రియకు సజావుగా జరగడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.



● పంటనష్టానికి పరిహారం చెల్లిస్తాం

- కరీంనగర్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ షౌకత్‌హుస్సేన్

హైనాలు, ఎలుగుబంట్లు, అడవిపందులు, కోతుల బెడద నుంచి రైతులకు, పంటలకు, పశువులకు నష్టం వాటిల్లిన సందర్భంలో అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వే జరిపి ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందిస్తాం. అటవీ జంతువులను ఎట్టిపరిస్థితుల్లో హతమార్చరాదు. అటవీ జంతువులను నిర్బం ధించటం, హతమార్చటంపై కఠిన చర్యలుం టాయి. పశువులను రాత్రి సమయాల్లో పంట పొలాల వద్ద కాకుండా ఇంటి వద్దనే ఉంచాలి. అటవీ జంతువులు బెడద ఉన్న ప్రాం తాల్లోని రైతులు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసు కోవాలి. ఏదైనా అటవీ జంతువులు సంచరిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలి.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తొలగించాలి

- పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

కరీంనగర్, నవంబరు 20 (అంధ్ర జ్యోతి, ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులను తొలగించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం కరీం నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7,707 కొనుగోలు కేంద్రాల్లో 14.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. పంటను తూకం వేసిన తరువాత వెంట వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. సన్న రకాలకు క్వింటాల్‌కు 500 బోనస్ అందిస్తున్నామన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకొని నష్టపో కుండా అవగాహన కల్పించా లన్నారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సవ ఎస్యలను పరిష్కరించాలన్నారు. సన్న రకం ధాన్యం గుర్తించే ందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి గ్రెయిన్ కాపర్ యంత్రం అందించాలన్నారు. సన్న రకం శాంపిళ్లను డిస్‌ప్లే చేయాలన్నారు. తెలంగాణ బియ్యానికి డిమాండ్ ఉందన్నారు. సోనా, ఆర్ఎన్ఆర్ తదితర రకాల బియ్యానికి ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. మిల్లర్లకు పారదర్శకంగా ధాన్యం కేటాయిస్తున్నామన్నారు. రైతులు అందించే ధాన్యంలో కోతలు విధించకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో రైతులు వానాకాలంలో 55 శాతం దొడ్డు రకం, 45 శాతం సన్న రకాలు సాగు చేశారన్నారు. ఇప్పటి వరకు 1,23,000 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందన్నారు. మిల్లర్లు, క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సహకార అధికారి రామానుజాచారి, జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, మేనేజర్ రజనీకాంత్, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

● రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ

చిగురుమామిడి: రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించాలని, రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని పౌరపరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులు సన్న వడ్లను ఎక్కువగా పండించాలన్నారు. పచ్చిగా ఉన్న వరి పంటలను కోయవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న మహిళా సంఘ సభ్యులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ట్రైనీ కలెక్టరు అజయ్ యాదవ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగ్‌రావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా సహకార అధికారి రామానుజాచారి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బి.మధసుధన్, ఐకెపి ఏపీఎం మట్టేల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిల్లర్లు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. గన్ని సంచుల కొరత తీర్చడంతో పాటు, బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ఛార్జీలు పెంచాలని కమిషనర్‌ను కోరారు.



కలెక్టరేట్ సమావేశంలో మందిరంలో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

● ధాన్యంలో 17శాతం తేమ ఉండాలి

కరీంనగర్ రూరల్: ధాన్యంలో 17శాతం తేమ ఉంటేనే కాంటా పెట్టాలని రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆదేశించారు. బుధవారం కరీంనగర్ మండలం నగునూర్ కొనుగోలు కేంద్రాన్ని ఆదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలసి తనిఖీ చేశారు. ధాన్యంలో తేమ శాతం 22 నుంచి 24 వరకు ఉందని 17 శాతం వస్తేనే కాంటా పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ రామానుజాచారి, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, కరీంనగర్ సింగిల్ విండో సీఈఓ రమేష్, డైరెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● రైతులు ధాన్యం ఆరబెట్టి తీసుకురావాలి

చొప్పదండి : రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం మండలంలోని రుక్మాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన తనిఖీ చేశారు. ధాన్యాన్ని పరిశీలించి రైతులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రాలకు తీసుకువస్తే కొనుగోలు ప్రక్రియ తొందరగా పూర్తి అవుతుందన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డీఎస్ఓ పర్సింగరావు, డీఎం రజినికాంత్ , డీసీఓ రామానుజచార్య , తహసీల్దార్ నవీన్‌కుమార్, ప్యాక్స్ సీఈఓ తిరుపతిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

- టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్
- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, పుస్తక పఠనంతోనే విజ్ఞానవంతులవుతామని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నేటి కాలంలో సెల్‌ఫోన్‌లు, టీవీలు, సినిమాలకే అతుక్కుపోతున్నారని, అవి మంచివేనని కానీ జీవితంలో అంతర్భాగమే తప్ప పరమావధి కావని అన్నారు. తాము కూడా గ్రంథాలయాలను సందర్శించి చదువుకొని ఈ స్థానంలో ఉన్నామని అన్నారు. నూతనంగా ఎంపికైన సంస్థ అధ్యక్షుడు సత్తు మల్లేశంను అభినందనలు తెలుపుతున్నాని, సిబ్బంది ఇంత గొప్పగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాలయాలని, ఎవరూ దొంగిలించనిది విద్య అని అన్నారు. ఆ విద్య విద్యాలయాలతో పాటు గ్రంథాలయాల్లో లభిస్తుందని అన్నారు. గ్రంథాలయానికి, విద్యార్థులకు టీఎన్‌జీవో పక్షాన తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం వారం రోజుల పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయ కార్యదర్శి ఎ సరిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోటీల న్యాయనిర్ణేతలు, బాలభవన్ సూపరెండెంట్ కట్ట మంజులాదేవి, ఉపాధ్యాయులు కె శ్రీధర్, సూర్యశ్రీ, గాయకు రాలు కల్వకోట వీణ, సిబ్బంది జి సరిత, జె గౌతమి, కె మల్లయ్య, పద్మావతి, రాజమల్లు, పి నాగభూషణం, టీఎన్‌జీవో రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

క్రైం కార్నర్

రాజీవ్ రహదారిపై కారు ప్రమాదం

ఇద్దరికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలో కాట్నపల్లి - నర్సయ్యపల్లి గ్రామాల మధ్య రాజీవ్ రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గోదావరిఖనిలోని ఓ మాల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎర్ర రంజిత్, అతని మిత్రుడు పిట్టల శ్రీకాంత్‌లు తమ ఢ్యూటీలు ముగించుకుని బుధవారం రాత్రి గోదావరిఖని నుంచి కారులో కరీంనగర్ వస్తున్నారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి ప్రాంతంలో ఎదురుగా ఓ లారీ వస్తుండడంతో ప్రమాదాన్ని తప్పించే యత్నంలో కారు అదుపుతప్పింది. మూడు పల్టీలు కొట్టి రోడ్డుపై పడిపోయింది. కారు ఉన్న రంజిత్ అక్కడే స్పృహ కోల్పోగా, శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని కరీంనగర్ ఆస్పత్రులకు తరలించారు. రంజిత్ చేతికి గాయం కాగా, శ్రీకాంత్ తీవ్ర గాయాలతో ఉన్నారు.

వైన్ షాప్‌లో చోరీ

సుల్తానాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సుల్తానాబాద్ పట్టణంలోని దావత్ వైన్స్‌లో చోరీ జరిగింది. వైన్‌షాపు నిర్వాహకులు రాత్రి షాపును క్లోజ్ చేసి తిరిగి యథావిధిగా బుధవారం షాపును ఓపెన్ చేయడంతో చోరీ విషయం వెలుగు చూసింది. షాపు యజమాని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని షాపును పరిశీలించారు. కొంత మద్యంతో పాటు నగదును దొంగలు ఎత్తుకెళ్లారని షాపు యజమాని తెలిపారు. పోలీసులు షాపులోని సీసీ కెమెరాలు పరిశీలిశించి విచారణ చేస్తున్నారు.

బీజేపీ దళిత నాయకుడిపై దాడి

జగిత్యాలరూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ దళిత నాయకుడు దుబ్బాక రమేష్‌పై నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచినట్లు జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం రమేష్ బుధవారం ఉదయం మోతె బైపాస్ నుంచి వెళ్తున్న క్రమంలో నలుగురు వ్యక్తులు కారులో వచ్చి ముసుగులు ధరించి రమేష్ పై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరచినట్లు తెలిపారు. సీఐ, ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు దాడిలో ప్రమేయం ఉన్న ముగ్గురు అనుమానిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలి మృతి


సరోజన (ఫైల్)

హుజూరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన నక్క సరోజన (60) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోర్నపల్లికి చెందిన నక్క సరోజన ఆదివారం బయటికి వెళ్లింది. ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలించగా బోర్నపల్లి చెరువులో శవమై కనిపించింది. సరోజన ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతురాలి కుమారుడు నక్క కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కరీంనగర్ క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తికి చెందిన దుర్గం కొమురమ్మ(58)మంగళవారం మృతి చెందిందని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. కొమురమ్మ ఈ నెల 12న తన ఇంటిలో పొయ్యి వద్ద నీటిని వేడిచేస్తున్న సమయంలో చీరకు మంటలు అంటుకుని శరీరం కాలిపోయింది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

యూపీ పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు?

జగిత్యాల క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) :సైబర్ నేరాలకు సహకరిస్తున్నారనే కారణంతో జగిత్యాల జిల్లాకు చెందిన ఇద్దరు యువకులను ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. జిల్లాలోని గొల్లపల్లి మండలం దట్నూర్, జగిత్యాల పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు సైబర్ మోసగాళ్లకు సహకరించారనే కారణంతో యూపీ పోలీసులు అరెస్టు చేసి విచారణకు యూపీకి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఈ ఘటనపై జగిత్యాల పట్టణ పోలీసులను వివరణ కోరగా యూపీ పోలీసులు వచ్చిన విషయం వాస్తవేమనని అదుపులోకి తీసుకున్న విషయం తెలియదని దాటవేశారు.

గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

ధర్మపురి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని నేరెళ్ల శివారులో బిహార్‌కు చెందిన గంజాయి ముఠాను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. నేరెళ్ల గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనంలో 12 మంది అనుమానాస్పదంగా గుమిగూడి ఉన్నారని పోలీసులకు సమాచారం రావడంతో ధర్మపురి ఎస్ఐ గంగుల మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకుని తనిఖీ చేశారు. వారి వద్ద కిలో గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. బిహార్‌కు చెందిన పింటు కుమార్, రాజ్‌కపూర్ పటేల్, ఆనంద్‌కుమార్, దిల్వర్ కుమార్, అఖిలేష్ కుమార్, రిషికేశ్ కుమార్, బిషాల్ కుమార్, సర్జన్ కుమార్, మనీష్ కుమార్, జ్యోతిష్ కుమార్, పంకజ్ కుమార్, బిట్టు పటేల్‌ను అరెస్ట్ చేసి వారి వద్ద కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

బీసీల సమరభేరిని విజయవంతం చేయండి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే బీసీల సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకట్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీల సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని బీసీ కులాల నాయకులు హాజరై బీసీల ఐక్యత చాటాలని కోరారు. దేశ జనాభాలో 70 శాతం ఉన్న బీసీలకు కేవలం రూ.2 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం బీసీలను అణగదొక్కడానికేనని ఆరోపించారు. 70 కోట్ల జనాభాకు కేంద్రంలో వెనుకబడిన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నందగోపాల్, చిగుర్ల శ్రీనివాస్, అవారి లత, ముసిపట్ల లక్ష్మీనారాయణ, కొప్పు గంగాధర్, సిరిపురం రామచంద్రం, దండుగుల వంశీ, రాచకొండ రోజా, బండపల్లి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మూత'బడులు'..!

- విద్యార్థులు లేక మూసివేత
- విద్యార్థులు తక్కువ ఉంటే మరో పాఠశాలకు తరలింపు



విద్యార్థులు లేక మూతబడ్డ మల్యాలలోని ఉర్దూ మీడియం పాఠశాల


రాంపూర్ పాఠశాలలో ఇటీవల ఏర్పాటు చేసిన కుళాయిలు

మల్యాల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నప్పటికీ అందులో విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. పైగా విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలలు మూతబడిపోతున్నాయి. కొన్నిచోట్ల వింత పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు ఉన్నప్పటికీ వారికి అందుబాటులో చదువు అందించాల్సి ఉండగా మరో చోటకు తరలించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులకు అసౌకర్యంగా మారింది. మల్యాలలో మండలంలో ఈ విధంగా ఇప్పటి వరకు నాలుగు ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారు.

మల్యాల మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో ఈ విద్యాసంవత్సరం ఆరంభంలోనే మూతపడగా కొంపల్లెలో ముగ్గురు విద్యార్థులు ఉండడంతో దాన్ని తాటిపల్లి ప్రాథమిక పాఠశాలలో కలిపారు. సర్వాపూర్, కొత్తపల్లిలోనూ ముగ్గురు విద్యార్థులు ఉండగా సర్వాపూర్ ప్రాథమిక పాఠశాలలో కలుపడంతో ఆయా పాఠశాలలు మూతబడ్డాయి. ఇక రాంపూర్ ఒడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలో రికార్డు ప్రకారం ఐదుగురు విద్యార్థులతో పాటు మరి కొందరు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ఇటీవల ఉపాధ్యాయుల బదిలీ అనంతరం కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాలను ఒడ్డెర కాలనీకి 2కి.మీ దూరంగా గల రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో కలుపడంతో విద్యార్థులు నిత్యం వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా ఉపాధ్యాయుడు వచ్చిన తరువాతే ఇలాంటి పరిస్థితి నెలకొందని పాఠశాలను పాత చోటనే కొనసాగించాలని స్థానికుల వినతులను అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లి వచ్చే వరకు ఆందోళనకు గురవుతున్నామని అంటున్నారు. మూతబడిన పాఠశాలలో విద్యాసంవత్సరం ముందు దాదాపు పది లక్షల వ్యయంతో అమ్మ ఆదర్శ పాఠశాల కింద టాయ్‌లెట్లు, కుళాయిలు, ఫ్యాన్లు, లైట్స్ ఇతర వసతులు ఏర్పాటు చేశారు. అవన్నీ ఇప్పుడు వృథాగా మారుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు.



మరో చోటకు తరలించడంతో మూసి ఉన్న రాంపూర్ పాఠశాల

● విద్యార్థులు లేకనోవడంతోనే

విద్యార్థులు లేకపోవడంతో ఆయా పాఠశాలలను సమీప పాఠశాలల్లో కలిపాం. మల్యాలలో ఉర్దూ మీడియంలో విద్యార్థులు లేరు. నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. రాంపూర్ ఒడ్డెర కాలనీ పాఠశాలను రాంపూర్‌కు మార్చడంపై అడిగి తెలుసుకుంటా. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంచేందుకు కృషి చేస్తున్నాం.

- జయసింహారావు, మండల విద్యాధికారి

న్యూస్ బాక్స్

నేడు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

కరీంనగర్ క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్లుగా ఎంపికై తొమ్మిది నెలల పాటు కరీంనగర్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం(సీటీసీ), కరీంనగర్ పోలీస్ శిక్షణ కళాశాల(పీటీసీ)లో శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌ను బుధవారం నిర్వహించనున్నారు. సీటీసీలో 248మంది, పీటీసీలో 1103 మంది కానిస్టేబుళ్ల పరేడ్ నిర్వహించనున్నారు. సీటీసీకి ముఖ్య అతిథిగా డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్(డిజీ) కమలాసనొరెడ్డి, సీపీ అభిషేక్ మొహంతి, పీటీసీకి ముఖ్య అతిథిగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ విజయ్‌కుమార్ హాజరుకానున్నారు.

రూ. 6,850 పలికిన పత్తి

జమ్మికుంట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 6,850 రూపాయలు పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 50మంది రైతులు 511క్వింటాళ్ల విడి పత్తి, ఏడుగురు రైతులు 11 క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 6,850 రూపాయలు, కనిష్ఠ ధర 6,500 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. అదేవిధంగా 232 మంది రైతులు 3,930 క్వింటాళ్ల పత్తిని సీసీఐకి మద్దతు ధర ప్రకారం విక్రయించారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

మల్యాల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ మానస ఒక ప్రకటనలో తెలిపారు. మెట్‌పల్లిలో జరిగిన అండర్-12 లాంగ్ జంప్‌లో ఎ హర్షిత, 400మీటర్ల పరుగులో, బి కీర్తిక ద్వితీయ స్థానాల్లో నిలువగా అండర్-10 విభాగంలో 100 మీటర్ల పరుగులో కె దేవి ద్వితీయస్థానం సాధించింది.

టాస్క్ పోరాటంతోనే వృద్ధుల సంరక్షణ పాలసీ

- సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్


సిటిజన్స్ చట్టం పుస్తకం ఆవిష్కరిస్తున్న సంక్షేమ సంఘ సభ్యులు

కోరుట్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ (టాస్క్) పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీని రూపొందిండానికి నిర్ణయం తీసుకుందని టాస్క్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం కోరుట్ల డివిజన్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్ర వృద్ధుల సంరక్షణ పాలసీ, సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్‌కుమార్ మాట్లాడారు. కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీని రూపొందించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నక్క శ్రీనివాస్ వృద్ధుల నిరాదరణ కేసులు సత్వరంగా పరిష్కరిస్తూ రాష్ట్రంలోని ముందు వరుసలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, సైపోద్దిన్, లక్ష్మినారాయణ, రాజేశ్వర్, గంగారాంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


బస్సును తనిఖీ చేస్తున్న పోలీసులు

శంకరపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడికల్ గ్రామ శివారులో బుధవారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంలో దళితబంధు రానివారు కార్యక్రమాలను అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో వాహనాలను తనిఖీ చేసినట్లు ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్‌గౌడ్, ఎస్ఐలు రవి, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన ధాన్యం బస్తాలు


ధాన్యం ఎత్తుతున్న కూలీలు

శంకరపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతుల ధాన్యాన్ని ట్రాక్టర్‌లో రైస్‌మిల్లుకు తరలిస్తుండగా కేశవపట్నం శివారులో వడ్ల బస్తాలు కిందపడి కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై వడ్లు చిందరవందరగా పడిపోయాయి. మండలంలోని మొలంగూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో పాత గన్ని సంచుల్లో ధాన్యం నింపి కాంట వేశారు. ధాన్యం బస్తాలను ట్రాక్టర్‌లో లోడ్ చేసుకొని కేశవపట్నంలోని మిల్లుకు తరలిస్తుండగా ధాన్యం బస్తాలు కూలి రోడ్డుపై సంచులు చిరిగిపోయి ధాన్యం రోడ్డుపై పడిపోయాయి. సమాచారం అందుకున్న సదరు రైతు కూలీలతో ధాన్యం కుప్ప పోసి సంచుల్లో నింపి మిల్లుకు తరలించాడు. కాగా పాత గన్ని సంచుల్లో ధాన్యం తూకం వేయడంతో ట్రాక్టర్లపై నుంచి కింద పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం తరలింపునకు రైతులకు కొత్త గన్ని సంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

రాజన్న దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

- ఆలయంలోకి అనుమతించకపోవడంతో ఇబ్బందులు

వేములవాడ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో భక్తులకు ఇబ్బందులు తలేత్తాయి. సీఎం రేవంత్‌రెడ్డి రాజన్న ఆలయంలోని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమాలు చేసి రాజన్నను దర్శించుకోవడంతో ఆలస్యమైంది. దీంతో రాజన్న ఆలయ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు భక్తులకు లోనికి అనుమతించలేదు. దీంతో పెద్ద మొత్తంలో రాజన్న ఆలయ ప్రధాన ద్వారం మెట్ల వద్ద గంటపాటు నిరీక్షించిన భక్తులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాజన్న దర్శనం అనంతరం సభస్థలికి సీఎం వెల్లడంతో భక్తులను రాజన్న దర్శనానికి అనుమతిచ్చారు.

మాలల పాదయాత్రకు సంఘీభావం


పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

తంగళ్లపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో మాలలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘం అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా తంగళ్లపల్లి గ్రామ మాలలు భారీసంఖ్యలో పాల్గొని మానేరు వంతెన వద్ద సుధాకర్ పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. పులమాలలు, శాలువాలతో సన్మానించి పాదయాత్రలో భాగమై విజయవంతం చేశారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి గ్రామ మాల యువ కమిటీ అధ్యక్షులు గట్టిపెల్లి పరశు రాం, ఉపాధ్యక్షులు మ్యాకల సుధీర్, ఉపాధ్యక్షులు లింగం దేవరాజు, కోశాధికారి లింగం, శ్రీనివాస్, మండల నాయకులు లింగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట (ఆంధ్రజ్యోతి): ఎస్సీవర్గీకరణను వ్యతిరేకిస్తు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్రకు మండల నాయకులు సంఘీభావం తెలిపారు. తంగళ్లపల్లి మండలంలో కొనసాగిన పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎలుక రామస్వామి, మామిడి సంజీవ్, గూడ బాబు, మామిడి హరీష్, స్వామి, మహేందర్, రాజు, రాజెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల సందడి


గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు


గోదావరికి హారతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


స్వామి వారి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

ధర్మపురి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో బుధవారం కార్తీక భక్తుల సందడి నెలకొంది. స్థానిక లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ రామలింగేశ్వ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. నదిలో కార్తీక దీపాలు వదిలారు. నరసింహుని ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. శేషప్ప కళావేదికపై బ్రహ్మశ్రీ పాలెపు భరత్‌శర్మచే కార్తీక పురాణ ప్రవచనాలు చేశారు. భరత్‌శర్మను ఆలయం పక్షాన స్వామి శేష వస్త్ర, ప్రసాదాలు బహూకరించి సన్మానించారు.

● కొనసాగుతున్న గోదావరి హారతి

కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 19వ రోజు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు మంగళ గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ పూజలు

ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ మంగారి రాజేందర్ దంపతులు బుధవారం సందర్శించారు. ఆలయం వద్ద వారికి వేదపండితులు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు వారిని ఘనంగా ఆశీర్వదించి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందించి సత్కరించారు. ఆయన వెంట ధర్మపురి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రాజేందర్ దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు



సీఎం రేవంత్‌రెడ్డికి రాజరాజేశ్వర స్వామి చిత్రపటం, త్రిశూలం అందజేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

రాజన్న అన్నదాన సత్రానికి రూ. 35.25 కోట్లు

● నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వం

వేములవాడ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేముల వాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అన్నదాన సత్రానికి రూ 35.25కోట్లు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో విడుదల చేసింది. వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, శీఘ్రమైన దర్శనం కలిగేలా ఆలయ విస్తరణ పనులకు ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం రూ.127కోట్లు మంజూరు చేయగా తాజాగా బుధవారం రోజున రాజన్న ఆలయ అన్నదాన సత్రానికి నిధులు కేటాయించడంపై సర్వత్రాహర్షం వ్యక్తమవుతోంది. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మూడు నెలల క్రితం రాజన్న ఆలయానికి వచ్చి రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తామని హామీచ్చారు. ఈ మేరకు మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో అన్నదాన సత్రానికి నిధుల మంజూరుకు కృషి చేసినందుకు పలువురు కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.





సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు ఆదిశ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ

వచ్చే నాలుగేళ్లలో 30 లక్షల ఎకరాల ఆయకట్టు

● భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



వేములవాడ, నవంబరు 20 (ఆంధ్ర జ్యోతి): రానున్న నాలుగుసంవత్సరాల కాలంలో తెలంగాణలో కొత్తగా 30లక్షల ఎకరాల ఆయుకట్టు అందుబాటులోకి తీసుకువస్తా మని రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం గుడి చెరువు ప్రాంగణలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుకోసం ఒక లక్ష 81వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నామమాత్రపు ఆయకట్టు మాత్రమే అందు బాటులోకి తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో వచ్చే నాలుగేళ్లలో కొత్తగా 30లక్షల ఎకరాల ఆయ కట్టును తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్2 ఫేస్1 పనులు త్వరితగతిన పూర్తిచేసి కరీం నగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో 1,51,400 ఎకరాలకి ఈ సంవత్స రంలోనే నీళ్ల ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని మూడు కోట్లమంది ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సూపర్ ఫైన్‌రకం సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా తెలంగాణ లో ఈ వానాకాలం సీజన్‌లో అత్యధిక మొత్తంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించడం గర్వకారణమన్నారు.

వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు

- గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వచ్చే నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇళ్ల అని, మిడ్ మానేరు నిర్వాసితులకు 250 కోట్ల రూపాయలతో 4696 ఇళ్ల మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వం వాగ్దానం చేసి తప్పించుకుపోతే తాము బేషజాలకు పోకుండా నిర్వాసితులకు ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. నాటి ప్రభుత్వం రెండు కోట్ల 58లక్షల ఎకరాల భూములను ధరణి పేరుతో విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందని, ప్రజా ప్రభుత్వం రాగానే తాము కేంద్ర ప్రభుత్వ సంస్థకు అప్పగించామన్నారు. పేదల భూములు ఎక్కడికీ వెళ్లవని, ధరణి పేరిట గత పాలకులు గులాబీ రంగు చొక్కాలు వేసుకున్న వారికి అప్పగించిన భూములను స్వాధీనం చేసుకుని పంచిపెడుతామన్నారు.

సీఎంకు స్వాగతం పలికిన ప్రముఖులు

వేములవాడ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేముల వాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వీచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి పలువురు ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. గుడి చెరువులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో 10.57 గంటలకు హెలిక్యాప్టర్ నుంచి దిగిన సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, డాక్టర్ సంజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి పుష్పగుచ్చాలు అంద జేసి ఘన స్వాగతం పలికారు. కాగా హెలిప్యాడ్ నుంచి రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యర్ పుష్పగుచ్చం అంద జేసి స్వాగతం పలికారు.

● మంత్రులకు స్వాగతం పలికిన అధికారులు..

వేములవాడలో సీఎం పర్యటన నేపథ్యంలో ముందుగా రాజన్న ఆలయానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్‌రావులకు చేరుకున్నారు. రాజన్న ఆలయానికి విచ్చేసిన మంత్రులకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

రూ. 679 కోట్లతో వేములవాడలో అభివృద్ధి పనులకు శ్రీకారం

సిరిసిల్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.679 కోట్లకు సంబం ధించిన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వేములవాడ దేవ స్థానం సంబంధించి రూ. 76 కోట్లతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. రూ 35 కోట్లతో నిర్మించే అన్నదాన సత్రం, రూ 47 కోట్లతో చేపట్టే రోడ్ల విస్తరణ, రూ 3.5 కోట్లతో నిర్మించే మురికి కాలువ నిర్మాణం, రూ 50 కోట్లతో ఏర్పాటు చేసిన యారన్ డిపోను ప్రారంభించారు. రూ 236 కోట్లతో మిడ్‌మానేరు నిర్వాసితుల కోసం 4,696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.42 కోట్లతో రుద్రంగిలో నిర్మించే అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. సిరిసిల్లలోని మెడికల్ కళాశాలకు సంబంధించి రూ.66 కోట్లతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు.

వేములవాడలో రూ.1.45 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రూ.4.80 కోట్లతో నిర్మించిన ఉమెన్స్ హాస్టల్ భవనం ప్రారంభించారు. మేడిపల్లిలో రూ.5కోట్లతో నిర్మించే జూనియర్ కళాశాల పనులను ప్రారంభించారు.

గుండె ఉప్పొంగే భావోద్వేగ తరుణమిది..

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కొత్త ప్రభుత్వం ఏర్పడిన పది మాసాల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి దాదాపు 1000కోట్ల రూపాయలతో రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకోవడంతో గుండె భావోద్వేగంతో ఉప్పొంగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు, మిడ్ మానేరు నిర్వాసితులకు 4,696 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేసినందుకు ముంపు గ్రామాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 50కోట్లతో యారన్ డిపో ప్రారంభించుకున్నామన్నారు. నేతన్నలకు గత ప్రభుత్వం 230 కోట్లు బకాయిలు పెట్టిపోతే తమ ప్రభుత్వం బకాయిలు చెల్లించిందన్నారు.

గల్ఫ్ బాధితులను ఆదుకుంటున్న ప్రభుత్వం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



దశాబ్ద కాలంలో తెలంగాణ తీవ్ర నిర్లక్ష్యానికి గురికాగా, కేవలం 10నెలల కాలంలోనే రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్తున్నారని అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి దాదాపు 200 కోట్ల రూపాయలు ఏక మొత్తంలో మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్, సన్నాలకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పథ కాలు అమలు చేయడం లేదన్నారు. మిడ్ మానేరు నిర్వాసితులను, గల్ఫ్ బాధితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

ప్రతిపక్ష నాయకుల మాటలను తిప్పికొట్టాలి

- చేనేత, జౌళి శాఖ, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు ప్రతిపక్ష నేతలు చెప్పే మాటలని తిప్పికొట్టాలని చేనేత, జౌళిశాఖ, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణవ్యాప్తంగా ఈ వర్షాకాలం సీజన్‌లో కోటి యాభై మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందని, దేశంలోనే ఇది అత్యధికమని అన్నారు. రైతన్నలకు 30వేల కోట్లు రుణ మాఫీ చేస్తానని మాట ఇచ్చామని, ఇందులో భాగంగా ఇప్పటికే 18వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, త్వరలో మిగతా రుణమాఫీ కూడా చేస్తామన్నారు. నేతన్నల జీవితాల్లో వెలుగులను నింపేందుకు 50 కోట్ల రూపాయలతో యారన్ డిపో ఏర్పాటు చేశామని, నేతన్నకు చేయూతనిస్తున్నామని, నేతన్నకు బీమా, పావలా వడ్డీ రుణాలు ఇస్తు న్నామని, సంవత్సరం పొడుగునా నేతన్నలకు పనిఉండే విధంగా ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) మంజూరు చేస్తున్నామని అన్నారు. నేత వృత్తిపై మక్కువ ఉన్నవారు ఈ ఇన్‌స్టిట్యూట్లో శిక్షణ పొందితే అక్కడి నుండి నేరుగా ఉద్యోగం లోకి వెళ్ళవచ్చన్నారు.

రాజన్నకు సైతం శఠగోపం పెట్టిన ఘనత కేసీఆర్‌ది

- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన మాటను తప్పి శివు నికి సైతం శఠగోపం పెట్టిన చరిత్ర కేసీఆర్‌ది అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాజన్న ఆల య అభివృద్ధితో పాటు నేతన్నల, రైతన్నల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా రాజన్న అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం గొప్ప విషయ మన్నారు. వేములవాడ దేవస్థానం అభివృద్ధితోపాటు పట్టణ అభి వృద్ధి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు రాజన్న భక్తుడిగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వాసితులకు ఇళ్లు మంజూరు చేసి మాట నిలుపుకున్నారని అన్నారు. నేతన్నల కోసం యారన్ డిపో ప్రారంభించుకున్నామని, నేతన్నల ఉపాధి కోసం బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు పోతామన్నారు.

స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్‌కు ఓటేశారు..

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ



బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే తొమ్మిదిన్నర సంవత్సరాలు నిరంకుశ పరిపాలన చూపించారని, ప్రతిపక్షం హింసను, గూండాయిజాన్ని ప్రోత్సహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన సాగిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి ఓటేసి గెలిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఆకాంక్షలు తీరుతాయని చేసిన పోరాటాన్ని పోరాటాన్ని సోనియమ్మ గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని వాగ్దానాలను నిలబెట్టుకుంటుందని, సిరిసిల్లలో 170 కోట్లతో వైద్య కళాశాల భవనం నిర్మించుకుంటున్నామని తెలిపారు.

గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను తెలుసుకోవాలి

- పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్



గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడా ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో కరీంనగర్ ప్రాంతంలో నీళ్ల పేరిట, నిధుల పేరిట జరిగిన దోపిడీని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పది నెలల్లో ఐదు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో ప్రతినెలా కనీసం ఐదువేల ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. మర్రిపల్లి తన అమ్మమ్మ ఊరు అని, కలిగోట తన నానమ్మ ఊరని, ఈ విధంగా రుద్రంగికి చెందిన ఆది శ్రీనివాస్ తో తనది 35 ఏళ్ల అనుబంధమన్నారు. రాజరాజేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతోటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు.

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తాం

-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నాడు రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా వచ్చి ఇచ్చిన మాటను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి అయ్యాక అమలు చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ప్రతి సంక్షేమ కార్యక్రమానికి సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి ముందుకు వెళ్తున్నా మని అన్నారు. నిత్యం జనంలో ఉండే నాయకుడు, శ్రమజీవి ఆది శ్రీనివాస్‌ను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు వెళుతున్నామన్నారు. యారన్ డిపో ఏర్పాటు దీనికి ఒక నిదర్శనం అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని అన్నారు.

శబరిమల వెళ్లే భక్తులకు ఆర్టీసీ శుభవార్త

● అన్ని డిపోల నుంచి బస్సులు బుక్ చేసుకునే సౌకర్యం

భగత్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్షలో శబరిమల వెళ్లే భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త ప్రకటించింది. అన్ని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు ఆర్టీసీ ఆర్ఎం ఎస్ సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. శబరిమల వెళ్లే భక్తులకు బస్సు ధరలను సంస్థ ప్రకటించినట్లు తెలిపారు. సూపర్ లగ్జరీ (నాన్ ఏసీ) 36 సీట్ల బస్సుకు కిలోమీటర్‌కు 59 రూపాయలు, వెయిటింగ్ చార్జ్ గంటకు 300 రూపాయలు కాగా, రాజధాని ఓసీ 36 సీట్ల కెపాసిటీ బస్సుకు కిలోమీటరుకు 77 రూపాయలు వెయిటింగ్ ఛార్జి గంటకు 300 రూపాయలుగా నిర్ణయిం చారు. గత సంవత్సరం కంటే బస్సు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్ఎం తెలిపారు. పైన తెలిపిన చార్జీల్లో టోల్‌గేట్ చార్జీలు కూడా కలిపి ఉంటాయని, అదనంగా టోల్‌గేట్ చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గురుస్వామి బస్సు బుక్ చేసినచో వారికి ప్రయాణ చార్జి మినహాయించబడుతుందన్నారు. గురుస్వామి ఒకటి కన్న ఎక్కువ బస్సులు బుక్ చేస్తే రెండ వ దానికి రోజుకు 300 రూపాయల చొప్పున కమిషన్ చెల్లిస్తామన్నారు. ఒక వంట మనిషి ఇద్దరు మణికంఠ స్వాములు (పది సంవత్సరాల లోపు వారు)ఒక అటెండరు అనుమతించ బడుతారన్నారు. బస్సు బుక్ చేసిన ఆర్టీసి నేస్తం, ఏటీబి ఏజెంట్లకు రోజుకు 300 రూపా యల చొప్పున కమిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. బస్సు లోపల లగేజీ పెట్టుకోవడానికి భక్తుల కోరిక మేరకు రెండు సీట్లు తీయబడుతాయన్నారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో బార్డర్ టాక్స్ ఎంవి టాక్స్‌లను బస్సు బుక్ చేసుకున్న వారే చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిజిఎస్ఆర్‌టిసి బస్సులకు కేరళ రాష్ట్రంలో బార్డర్ టాక్స్ మినహాయింపు ఉందన్నారు. పార్కింగ్ రుసుము, పర్మిట్ టాక్సు బస్సు బుక్ చేసుకునే వారే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆర్‌టిసి బస్సులలో అనుభవజ్ఞులు అయిన రూటు టెలిసిన మంచి నైపుణ్యం ఉన్న డ్రైవర్లను ప్రతి బస్సుకు ఇద్దరిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి యాత్రను శుభ ప్రదం చేసుకోవాలని ఆర్ఎం కోరారు.

అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం



రథం ఎదుట మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

పెద్దపల్లి రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవునిపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. బుధవారం రథోత్సవం(జాతర) కావడంతో భక్తులు సుమారు 2లక్షల వరకు హాజరైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మొక్కులు తీర్చుకు నేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పెద్ద పల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణరావు, గడ్డం వివేక్‌లు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో బసంత్‌నగర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తెప్పలపై తప్పని తిప్పలు

- ● అసంపూర్తిగా వంతెన నిర్మాణ పనులు
- ● అంచనా వ్యయం రూ. 6 కోట్లు..
- ● అప్పటి ప్రభుత్వం విడుదల చేసింది రూ. 3 కోట్లు
- ● పిల్లర్లకే పరిమితమైన నిర్మాణ పనులు
- ● దశాబ్దాల తరబడి గ్రామస్థులు, రైతులను వెంటాడుతున్న కష్టాలు



నీటిలో తెప్పల పై వస్తున్న రైతులు, నీటిలో వస్తున్న ఎద్దులు

గొల్లపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్ల కల సాకారమవుతుందనుకున్న తరుణంలో గత ప్రభుత్వం అరకొర నిధులు విడుదల చేయడంతో గొల్లపల్లి మండలంలోని దట్నూర్ చెరువుపై నిర్మించతలపెట్టిన వంతెన నిర్మాణం పనులు పిల్లర్ల దశకే పరిమితమవడంతో గ్రామస్థుల కల కలగానే మిగిలిపోయింది. దట్నూర్ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కొన్ని దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వాగు అవతలి పక్కన గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు సుమారుగా వెయ్యి ఎకరాల వరకు ఉన్నది. పంటలను సాగు చేయాలంటే తప్పనిసరిగా వాగు దాటాల్సిందే. వేసవి కాలంలో మాత్రమే వాగులో నీటి నిల్వలు తక్కువ ఉంటాయి. మిగితా కాలాల్లో పై నుంచి వచ్చే వరద నీటితో నిత్యం వాగులో నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. దీంతో రైతులు, కూలీలు, మహిళా రైతులు, కూలీలు తప్పనిసరిగా తెప్పలపై వాగు దాట డం అలవాటు చేసుకున్నారు. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇచ్చిన ఆదేశాల మేరకు వంతెన నిర్మాణానికి రూ. 6కోట్లు వ్యయం అవుతుందని సంబంధిత ఉన్నతా ధికారులు అంచనా వేశారు. అంతపెద్ద మొత్తం ఒకే సారి ప్రభుత్వం మంజూరు చేయకుండా 2022 ఆర్థిక సంవత్సరంలో సీఆర్ఆర్ గ్రాంటు కింద రూ. 3 కోట్లను మంజూరు చేసింది. వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో మొదటి విడతగా రూ. 3 కోట్లు మంజూరు చేయగా, ఆ మేరకు సదరు కాంట్రాక్టర్ చెరువులో నిర్మా ణం పనులు మొదలుపెట్టి పిల్లర్లదశలో నిర్మాణం పనులను నిలిపివేశారు.

నిలిచిపోయిన వంతెన నిర్మాణం పనులు

నాలుగు దశాబ్దాలుగా మండలంలోని దట్నూర్ వాగు పై వంతెనను నిర్మించాలని గ్రామస్థులు కోరుతూ వస్తున్నారు. గ్రామస్థుల మొరను ఆలకించిన గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కొప్పులఈశ్వర్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించగా 2022 సంవత్సరం లో నిర్మాణం పనులను ప్రారంభించారు. దీంతో వంతెన నిర్మాణం పూర్తవుతుందని భ్రమించిన గ్రామస్థుల ఆశలు నిధుల లేమితో అడియాశలయ్యాయి. దీంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది.

తెప్పల పై ప్రయాణం..

రైతులకు చెందిన పంట భూములు వాగు అవతలి పక్కన ఉండడంతో రైతులు, కూలీలు తెప్పలను ఆశ్రయిస్తూ వాగు దాటుతున్నారు. తెప్పల పైనే కూలీలను తరలించడం, ఎద్దులను నీటిలోనుంచే దాటించడం, పశుగ్రాసం, ఎరువులు, విత్తనాలను తరలిస్తున్నారు.

వంతెన పూర్తవడానికి మరో రూ. 3 కోట్లు అవసరం :

వంతెన నిర్మాణం అంచనా వ్యయం మొత్తం రూ. 6 కోట్లని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 3కోట్లతో పిల్లర్ల దశలో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. మరో రూ.3 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తే గ్రామస్థుల కల సాకారమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. బెడ్‌బ్లాక్స్ వరకు నిర్మాణం పూర్త వగా స్లాబ్, రిటైనింగ్ వాల్స్‌కు అదనపు నిధుల తో నిర్మాణం పనులు పూర్తవు తాయని అధికారు లు తెలిపారు. యుద్ద ప్రతిపాదికన వంతెన నిర్మా ణంను పూర్తిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వరి కోతలప్పుడు పక్కనే ఉన్న చిల్వకోడూర్ నుంచి అబ్బాపూర్ మీదుగా తమపంట భూముల్లోకి వాహనాలను తరలిస్తూ ఆర్థిక భారంలోకి కూరుకుపోతున్నారు. సుమారు 5 కిలో మీటర్ల దూరం తిరగాల్సిన పరిస్థితి రావడంతో గ్రామస్థులను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తోంది.



పిల్లర్ల దశకే పరిమితమైన దట్నూర్ వంతెన నిర్మాణం పనులు

తెప్పలే మాకు దిక్కు..



నాగు వాగు అవలి పక్కన రెండున్నర ఎకరాల పంట భూమి ఉంది. మరో 3 ఎకరాలు కౌలుకు తీసు కున్న. అండ్ల పొలం పండించి కుటుంబాన్ని పోషించు కుంటున్న. ఇప్పుడు వాగులో నీళ్లు ఉన్నాయి. అరిగోస పడి పంట పండించిన. చేతికంది వచ్చే సమయం. పంటను చూసుకునేందుకు, పంటల సాగు అప్పుడు, ఎప్పుడైనా తెప్పలె మాకు దిక్కు. ఎడ్లు, ఎగుసం అంతా తెప్పల మీద పోయి ఎల్లదీసుకుంటున్నాం. బ్రిడ్జ్ అయితే మాకు తిప్పలు తప్పుతాయి.

-గుడికందుల పోచయ్య, రైతు, దట్నూర్

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం..

గొల్లపల్లి మండలంలోని దట్నూర్ వాగుపై నిర్మిస్తు న్న వంతెన నిర్మాణానికి ఇప్పటివరకు రూ. 3 కోట్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేయడంతో ఆ మేరకు నిర్మాణం పనులు పూర్తయ్యాయి. అదనంగా మరో రూ. 3కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే టెండర్లు పిలిచి నిర్మాణం పనులు పూర్తి చేయిస్తాం. నిధుల లేమితోనే వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది.

-ప్రభాకర్, ఏఈ, పీఆర్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్,నవంబర్ 20(ఆంధ్రజ్యోతి): నగరంలో విద్యుత్ మరమ్మతులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ టు ఏడీఈ లావణ్య తెలిపారు. కార్పెంటర్ సొసైటీ, సంతోషిమాత హనుమాన్ దేవాలయం, పల్లవి పిల్లల ఆసుపత్రి, గీతా భవన్ వెనుక వైపు ప్రాంతం, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, ముకరంపుర, ఫైర్‌స్టేషన్ ప్రాంతం, ఆర్.బి స్వీట్ హౌస్, జాఫ్రి మజిద్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పుస్తక ప్రదర్శన

కరీంనగర్ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పుస్తక ప్రదర్శనను లైబ్రేరియన్ లలిత శర్మ ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన 200లకు పైగా పుస్తకాలను అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సమత పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సిద్ధార్థ విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నగరంలోని భగత్‌నగర్ సిద్ధార్థ పాఠశాల విద్యార్థి ఎం సాయిచైతన్య ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అండర్-14 విభాగంలో 80 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, రిలే విభాగంలో బ్రాంజ్ పతకం సాధించాడు. జార్ఖండ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు.

అయ్యప్ప దీక్షాపరులకు సన్మానం

కరీంనగర్ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నుంచి శబరిమలైకి గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న మహాపాదయాత్ర చేస్తున్న దీక్షాపరులకు బుధవారం తమిళనాడు రాష్ట్రం సేలం అయ్యప్ప దేవాలయంలో సన్మానించి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కలికోట ముఖేశ్, సంతోష్, డి సంపత్, రాకేశ్, రమేశ్, రమేశ్ పాల్గొన్నారు.

‘యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి’



మాట్లాడుతున్న ఏసీపీ మాధవి

కరీంనగర్ క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏసీపీ మాధవి అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై కరీంనగర్‌లోని కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఒకటో టౌన్ సీఐ బిల్ల కోటేశ్వర్ ఆధ్వ ర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాధవి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సరిలాల్, ఎస్ఐ రాజన్న, కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సాకేత్‌రామారావు, ప్రిన్సిపాల్ అర్జున్‌రావు, అనూష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

●బొమ్మకల్‌లోని మైనార్టీ స్కూల్‌లో గంజాయిపై కరీంనగర్ రూరల్ ఎస్ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి వృద్ధిలోకి రావాలన్నారు. గంజాయి వంటి చెడు వ్యసనా లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

●భగత్‌నగర్: కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ (బావుపేట) ఉన్నత పాఠశాలలో మత్తు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాల వలన మానసికంగా, శారీరకంగా, సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఎక్సైజ్ సిబ్బంది స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

‘విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం’



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

భగత్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందని ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ఆరోపించారు. బుధవారం నగరంలోని బస్టాండ్ ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. నెల రోజుల్లో బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇంత వరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి సందీప్‌రెడ్డి, మచ్చ అభిలాష్, శ్రీనివాస్, నరేష్, సురేష్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

‘ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి’

భగత్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ డిమాండ్ చేశారు. ఆరు వందల కోట్ల బకాయిలు ఉండడంతో పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి పేద విద్యార్థులు చదువులకు దూరం కాకుండా చూడాలన్నారు. లేకపోతే ఉద్య మాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

‘బండి సంజయ్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం’

భగత్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పర్యటన సందర్భంగా కేంద్ర బండి సంజయ్‌కుమార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీంలోకి వేములవాడ రాజన్న క్షేత్రాన్ని తీసుకు వచ్చిన ఘనత కేంద్ర మంత్రి బండి సంజయ్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులు రేవంత్‌రెడ్డికి కనిపించక పోవడం విడ్డూరమన్నారు.

కేంద్ర ఆర్కిటెక్చర్ బృందం రాజన్న ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌తో పరిశీలించిందన్నారు. చొప్పదండి, మానకొండూర్ నియోజక వర్గాల్లో మీ పార్టీ ఎమ్మెల్యేలను కలుపుకుని చేసిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలును కాంగ్రెస్ పార్టీ గాలికి వదిలి వేసిందని ఆయన విమర్శించారు.

‘ఎస్సారెస్పీ కాలువ భూమి ఆక్రమణ’

కరీంనగర్ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 70లో ఎస్సారెస్పీ కాలువ భూమి ఆక్రమణకు గురైందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశిపాక రమేష్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు నిర్మిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

‘పేదల పక్షాన సీపీఐ పోరాటం’


సీపీఐ సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

కరీంనగర్ రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పేదల పక్షాన సీపీఐ పోరాడుతుందని సీపీఐ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బొమ్మకల్ గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో వందేళ్ళ ఘన చరిత్ర గల పార్టీ సీపీఐ అని తెలిపారు. ఇళ్ళ స్థలాలు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, రైతు భరోసా, రుణమాఫీ కోసం గొంతు విప్పి ప్రశ్నించేది ఎర్ర జెండా నాయకులేనని అన్నారు. వందేళ్ళ సీపీఐ ఆవిర్భావ వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి సాయవేని రాజమల్లు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సదానందం, కాల్వ శ్రీనివాస్, అనవేని కొమురయ్య, కాల్వ కొమురయ్య, ఎం సదయ్య, బొడుగు కొమురయ్య, ముక్కెర భూమయ్య, కాస సంతోష్, బండి అంజి, పురాణం పవన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

(5వ పేజీ తరువాయి)

ఆమోదం అయిందని అన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదం ఆషామాషీగా జరగలేదని, అల్లాటప్పాగా ఎవరూ ఇవ్వలేదని అన్నారు. సోనియాగాంధీ ఆంధ్రప్రదేశ్‌లో 155 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలు, పార్టీ శాశ్వతంగా నష్టపోయినా నష్టపోతుందని తెలిసిన తెలంగాణ ప్రజల కోరికను నేరవేర్చారని అన్నారు. బండి సంజయ్‌ని రెండు సార్లు పార్లమెంట్‌కు పంపిస్తే మంత్రి అయ్యాడు. కరీంనగర్‌కు నరేంద్రమోదీ నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చాడా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో ఎప్పుడైనా మాట్లాడాడా అని అన్నారు. అంతకుముందు మూడు సార్లు బీఆర్ఎస్‌ను గెలిపించినా వాళ్ల కూడా గుండుసున్నా ఇచ్చారని అన్నారు.

రాజన్న కోరికలు తీర్చే దేవుడని, రాజన్న మందిరం పది సంవత్సరాలుగా పడావుగా ఎందుకు పడిందని ప్రశ్నించారు. దాదాపు పది సంవత్సరాలు కేసీఆర్ 80 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టాడని, తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచాడని అన్నారు. రూ 100 కోట్లతో రాజన్న దేవాలయాన్ని అభివృద్ధి చేయలేకపోయిండని, కొండగట్టు హనుమంతుడి ఆశీర్వాదం తీసుకుని శ్రీరాంసాగర్ నుంచి మొదలుకుని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరకు కాంగ్రెస్ పార్టీ కట్టినవి అని మిగిలిన వాటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వాయిదాలు పడుతున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీనిపై సమీక్ష నిర్వహిస్తారని అన్నారు. కరీంనగర్‌లో సాగునీటి ప్రాజెక్టలపై సమీక్ష నిర్వహించి ఎని నిధులు కావాలి, ఎంత కాలంలో పూర్తయితాయనే దానిపై ఎమ్మెల్యేల సలహాలు తీసుకుంటారని అన్నారు.

● నేత కార్మికులకు ఉపాధి

నేత కార్మికులకు ఉపాధి కల్పించడానికి 65 లక్షల మంది స్వశక్తి సంఘాల్లోని మహిళలకు రెండు చీరల చొప్పున కోటి 30 లక్షల చీరలు పంపిణీ చేయడానికి నిర్ణయించడం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. పవర్‌లూమ్‌లపై నేసే పాలిస్టర్‌తో పాటు కాటన్ కలిపి డిజైన్లు రూపొందించాలని మహిళలకు ఆత్మగౌరవంతో ఉండే విధంగా చీరలు తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న నేతన్నలు, గీతన్నలు, గల్ఫ్ కార్మికులకు ఆదుకోవడానికి బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కుటుంబాలకు రూ 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

న్యుమోనియాను నిర్లక్ష్యం చేయొద్దు


మాట్లాడుతున్న డాక్టర్ పరమేశ్వరన్

సుభాష్‌నగర్, నవబంరు 20 (ఆంధ్రజ్యోతి): న్యుమోనియాను నిర్లక్ష్యం చేయవద్దని సోమాజిగూడ యశోద హాస్పిటల్ పల్మినరీ వైద్యుడు డాక్టర్ పరమేశ్వరన్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం నగరంలోని యశోద సెంటర్‌లో ఇటీవల న్యుమోనియాకు గురై చికిత్స పొందిన వ్యక్తి గురించి తెలియచేశారు. జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనికి చెందిన సంగు శ్రీనివాస్(50) జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడడంతో ఆయన హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కు వెళ్లాడు. అతడిని పరీక్షించిన డాక్టర్ పరమేశ్వరన్ మరిన్ని పరీక్షలు చేయగా అతను తీవ్రమైన న్యుమోనియతో పాటు, లివర్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతనికి చికిత్స ప్రారంభించి జబ్బును నయం చేశామన్నారు. న్యుమోనియాను ప్రారంభ దశలో గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చన్నారు. న్యుమోనియ ఇంజక్షన్ కూడా ఉంటుందని దానిని వేసుకోవాలని సూచించారు.

రేపు ‘పరిచయం’ వ్యాస సంపుటి ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వేంకటేశ్వర్లు రచించిన 'పరిచయం' వ్యాస సంపుటి ఆవిష్కరణను శుక్రవారం ఉదయం 11-30 గంటలకు ఎస్ఆర్ఆర్ కళాశాల రూమ్ నెం 53లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఆవిష్కర్తగా డాక్టర్ నలిమెల భాస్కర్, ప్రత్యేక ఆహ్వానితునిగా డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి హాజరౌతారని పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయుడు నగునూరి శేఖర్ పుస్తక అంకిత స్వీకర్తగా పాల్గొంటారని తెలిపారు. అతిథులుగా అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, గాజోజు నాగభూషణం, మల్లారం శ్రీనివాసరెడ్డి హాజరౌతారన్నారు.

బీసీల సమరభేరిని విజయవంతం చేయండి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీల సమరభేరిని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలలో అత్యంత వెనబడిన కులాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. దేశంలో సుమారు 2,650కిపైగా బీసీ కులాలు ఉన్నాయని, ఇప్పటి వరకు పార్లమెంట్, అసెంబ్లీ మెట్లు ఎక్కని కులాలు సుమారు 2,400లకు పైగా ఉన్నాయన్నారు. చట్టసభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కుల గణనతో పాటు జన గణన చేపట్టాలన్నారు. బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధానం కేవలం బీసీ ఉద్యోగులకే పరిమితం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, రక్షక దళం చైర్మన్ ఉదయ్, సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్, సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి సందబోయన ప్రసాద్, పయ్యావుల మహేశ్, బెల్లం నరేందర్, గాలి రమేశ్, పెద్ది శ్రీనివాస్, నల్లగోని శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూప, ప్రధానకార్యదర్శి ఆవారు లత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, మహదేవుని భార్గవి, సంధ్ర సరిత, లత, జె సత్య, జి సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

వీణవంక, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రామ్మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో గ్రంథాలయ వారోత్సవాలు

చొప్పదండి, నవంబరు20 (ఆంధ్రజ్యోతి):మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన పెయింటింగ్, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కల్నల్ కెసి రావు , ప్రిన్సిపాల్ కాళహస్తి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, రమేష్ , ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

పర్మిషన్ల కోసం లంచం అడిగితే ఫోన్ చేయండి

- మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్

జమ్మికుంట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఇంటి పర్మిషన్ల కోసం ఎవరైనా లంచం అడిగితే తనకు ఫోన్ చేయాలని కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆక్రమణకు గురైన మున్సిపల్ భూమిని కమిషనర్ పరిశీలించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమించిన వ్యక్తికి పలు మార్లు నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదని, గురువారం ఉదయం వరకు అక్రమ నిర్మాణం తొలగించకుంటే తామే తొలగిస్తామన్నారు. ఇంటి పర్మిషన్ల కోసం ఎవరినీ సంప్రదించవద్దని, నేరుగా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్యాంకులను సందర్శించిన ఏసీపీ


వీణవంకలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న పోలీసులు

హుజూరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులను ఏసీపీ శ్రీనివాస్‌జీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఆయన వెంట టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

● వీణవంక: బ్యాంక్‌లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బ్యాంక్‌లను పరిశీలించారు. బ్యాంక్‌లలో సెక్యూరిటీ గార్డుల వివరాలను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

ఈ నెల 28 వరకు ఓటరు నమోదు చేసుకోవాలి

మానకొండూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అర్హులైన యువతీ, యువకులు ఈ నెల 28 వరకు నూతనంగా ఓటరు నమోదు చేసుకోవాలని ఏఈఆర్‌వో రాజేశ్వరి కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 23, 24వ తేదీల్లో నియోజకవర్గంలో ఓటరు నమోదుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డివి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు


సమావేశంలో మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు

మానకొండూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివి బ్లాక్ మెయిల్ రాజకీయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆరోపించారు. మానకొండూర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభ విజయోత్సవ సభ కాదని కేవలం అది ప్రారంభ సభ మాత్రమేనని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలల దాటినా అభివృద్ధి శూన్యమని కనీసం ఎన్నికల హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలం అయిందన్నారు. కేటీఆర్, హరీష్‌రావులు బిల్లా రంగాలు కాదని, వారు కృష్ణార్జునులని, రేవంత్‌రెడ్డి ఆయన సోదరుడు తిరుపతిరెడ్డిలే బిల్లా రంగాలని అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి రాష్ట్రాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేశాడని, సీఎం రేవంత్‌రెడ్డి ఏ మేరకు అభివృద్ధి చేశాడో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కాంగ్రెస్ నాయకులు పరుగులు పెట్టడడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆర్. వెంకట్‌స్వామి, పిట్టల మధు, నెల్లి మురళీ, కొట్టె రఘు తదితరులు ఉన్నారు.

గ్యాస్ వాడకంపై అవగాహన

వీణవంక, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని మోడల్ స్కూల్ ఆవరణలో బుధవారం శ్రీసాయి తిరుమల ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్యాస్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు గురించి డిస్ట్రిబ్యూటర్ గాండ్ల సమ్మక్క అవగాహన కల్పించారు.

ఆమె చూపు సజీవం

జమ్మికుంట రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని చర్చి కాలనీకి చెందిన రాసమల్ల రోజ ఇటీవల గుండెపోటుతో మృత్యువాత పడింది. వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరించారు. బుధవారం ఫౌండేషన్ వారు సంస్మరణ సభ ఏర్పాటు చేసి నేత్ర, అవయవ, శరీరదానంపై అవగాహన కల్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు.

వరి కొయ్యలు కాల్చవద్దు

తిమ్మాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పొలంలో వరి కొయ్యలు కాల్చవద్దని మండల వ్యవసాయధికారి సురేందర్ ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. వరికొయ్యలను తగలబెడితే భూమి పైపొరల్లో ఉండే సూక్ష్మజీవులు నశించి భూమిసారం దెబ్బతింటుందన్నారు. దీంతో పంట దిగుబడి తక్కువ అవుతుందని అన్నారు. వరి కొయ్యలను కుళ్లింప చేయడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

తిమ్మాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ఆర్‌బిఐ కౌన్సిలర్ల సహకారంతో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అన్నారు. విద్యార్థులు ఆర్థిక నేరగాళ్ల ఉచ్చులో చిక్కకుండా ఆర్‌బిఐ వారి సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఏవో రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన నాయకులు

గంగాధర, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : వేములవాడలో బుధవారం నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు గంగాధర కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కురిక్యాల సింగిల్ విండో అధ్యక్షుడు వెలిచాల తిరుమల్‌రావు, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజితశ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మనోహర్, అట్ల రాజిరెడ్డి, బాపురెడ్డి, సత్తు కనుకయ్య తదితరులు వెళ్లారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

గంగాధర, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీఎం వేములవాడ పర్యటన దృష్ట్యా ముందస్తుగా ఎస్ఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గంగాధరలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, మాజీ సర్పంచ్‌లు మడ్లపల్లి గంగాధర్, దామోదర్, మేఘరాజు, నజీర్‌హుస్సైన్, లక్ష్మీరాజం, నాయకులు సాగి మహిపాల్‌రావు, అలువాల తిరుపతి, సుంకె అనిల్, ఆదిమల్లు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

రామడుగు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేట, గుండి, రామడుగు గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రలో భాగంగా బుధవారం కళాకారులు ప్రభుత్వ పథకాలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దళిత ద్రోహి

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జమ్మికుంట, నవంబర్ 20 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దళిత ద్రోహి అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఓ వివాహ వేడుకకు ఎమ్మెల్సీ హాజరయ్యారు. అనంతరం బల్మూరి వెంకట్ మాట్లాడుతూ దళితబంధు రాకుండా అడ్డుకున్న వ్యక్తి కౌశిక్‌రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తి దళితబంధు పేరిట రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. దళితబంధు లబ్ధిదారుల నుంచి కౌశిక్‌రెడ్డి అనుచరులు లక్షలాది రూపాయలు వసూలు చేశారన్నారు. దళితులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం దళితబంధు నిధులు విడుదల చేస్తుందని, లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జనవరి నుంచి తాను హుజూరాబాద్‌లో పర్యటిస్తానని, ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించాలి: డీఈవో

రామడుగు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు అన్నారు. మండలంలోని గుండి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తరగతి వారీగా సామర్థ్యాలను సాధించాలని, ఉత్తమ విద్యార్థులను జిల్లాకు అందించాలని సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేట ర్ అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం దయాకర్ తదితరులు ఉన్నారు.

సైదాపూర్ ఏఎంసీ పాలకవర్గం నియామకం

● చైర్మన్‌గా దొంత సుధాకర్


దొంత సుధాకర్

సైదాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలానికి నూతనంగా మంజూరైన వ్యవసాయ మార్కెట్‌కు కమిటీని తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు రిజర్వు కావడంతో వెన్కేపల్లి మాజీ సర్పంచ్, ప్రస్తుత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్‌ను చైర్మన్‌గా నియమించారు. వైస్ చైర్మన్‌గా న్యాదండ్ల రాజ్‌కుమార్, డైరెక్టర్లుగా నెల్లి సదానందం, మహ్మద్ చోటేమియా, పల్లె గోపాల్‌రెడ్డి, బొల్లం సమ్మయ్య, పెద్ది తిరుపతి, బైరి రాజు, చల్లూరి రాజయ్య, మద్దూరి రజిత, ఈరల్ల శ్రీనివాస్, తాళ్లపెల్లి వెంకటేశం, ఉడిగే రాజశేఖర్, వి సైదాపూర్ పీఏసీఎస్ చైర్మన్, కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి, హుజూరాబాద్ అగ్రికల్చర్ అస్టెంట్ డైరెక్టర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌లను నియమిస్తు తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. తమపై నమ్మకంతో మార్కెట్ కమిటీలో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు మార్కెట్ కమిటీ పాలకవర్గసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

జమ్మికుంట రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ మాధవిలత అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మా ట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్న త శిఖరాలను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని హుజూరా బాద్ ఎక్సైజ్ ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని న్యూ శాతావాహన హైస్కూల్ లో ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దని, వాటిని సేవించడం వల్ల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియ ల్ ట్రస్టు వ్యవస్థాపకుడు గంగిశెట్టి జగదీశ్వర్ సుమారు 200మంది విద్యార్థులకు ఉచితంగా పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జయప్రకాష్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.